# నేను - నా "రాజా" (Part-III) - by పార్థు

Back Home

<< Prev

ఈ పేజీని పంపండి

గత రెండు వారాలు గా "రాజా" తో నా అనుబంధం మొదలైన వైనం వర్ణించాను. అజరామరమైన ఆణి ముత్యాలన్నింటిని వినటమే కాని, ఒక్కొక్కటే విశదీకరించే విషయం నాకు లేకపోవటం చేత, ముగించే ముచ్చటైన ఈ మూడో భాగం లో చెప్పాలి అనుకునేవి...,

Part 1:"అభినందన మందార మాల:"
Part 2:"అపనింద రాగాల మేల"
Part 3: "నా Top 25 "ఇళయరాజా గీతాలు"
Part 4: "కృతజ్ఞతలు"

## Part 1: "అభినందన మందార మాల:"

### 1) "నీవే అమరస్వరమే:" ( Meastro)

ఇళయరాజా పాట కి ఒక ఒరవడి వుంది. నాటి తరం "గొప్ప" సంగీత దర్శకుల మాట ఎలా వున్నా, నేటి తరం "డప్పు" సంగీత దర్శకులు మాత్రం పట్టు సాధించలేక పోయింది ఇదే.

ఇళయరాజా పాట "సంక్రాంతి ముగ్గు" లాంటిది. తొలి చుక్క నుండి, తుది చుక్క వరకు అల్లుకుపోవడమే దాని ప్రత్యేకత. పాట ప్రారంభం చక్కని instrumentation తో మొదలై, అదే లెవెల్ ని maintain చేస్తూ, పల్లవి లోకి జారుకుని, శృతి బేధాలను సమాంతర శ్రేణిలో వుంచుతూ, చరణానికి చేరువ చేసి, ఐస్ క్యూబ్ గొంతు మధ్య లోంచి, కడుపు లోకి జారినంత smooth గా, చరణాల "చరణాలను" కలుపుతూ, interludes అనుసంధానం చేసి, ఆద్యంతం, ఆహ్లాదకరంగా మలచడం, ముంగిట వేసిన సంక్రాంతి ముగ్గు కి రంగులు అద్దటమే అవుతుంది. ఈ "పల్లవి-చరణం-చరణం" ల మధ్య ఇంత చక్కటి అవగాహన, ఆరోగ్యకరమైన సంబంధం అన్నది, ఒక్క ఈయన పాటల్లోనే నూటి కి 90 పాళ్ళు కనిపిస్తుంది(నాకు).

### 2) "రాజాధి రాజాను నేను రా:" (Quantity Vs Quality)

నిజం. పాండవుల అరణ్యవాసం కూడా తొందరగా ముగుస్తుందేమో కాని, కొంత మంది దగ్గర నుండి పాట మాత్రం రాదు. తీరా వచ్చాక, చూద్దుం కదా, అదేదో కౌరవుల కాలం నాటి కిచిడి పాట లాగ అనిపిస్తుంది. మరి కొంత మంది, పాపం "ప్రపంచ యాత్ర" చేసి వస్తే గాని, పాట కూర్చే ప్రహసనం మొదలెట్టలేరు. "ప్రపంచ యాత్ర" చేసే స్థోమత, కొత్త విజ్ఞానాన్ని సరిగా వాడుకోలేని అసమర్థత కల మూడో రకం, అందుబాటు లో వున్న ఆణి ముత్యాల కు, మెడలు వంచి, మనసు విరిచి, ముసుగు వేసి, మసి పూసేస్తుంటారు.

మరి, ఇళయరాజా 30 ఏళ్ళ లో (1976-2006), దాదాపు 900 సినిమాలకి పాటలు కూర్చారు. అంటే,

సగటున 30 సినిమాలు ఒక సంవత్సరానికి. సినిమా కి 4 పాటలు చొప్పున తీసుకున్నా, 120 పాటలు. ఇందులో ఒక భాష లోంచి, ఇంకో దాన్లోకి తర్జుమా అయినవి 40 పోయినా (ఇది చాలా ఎక్కువ), మిగిలింది 80 పాటలు. చరిత్ర చెపుతున్న దాన్ని బట్టి, ఇందులో 50 పాటలు అన్నీ వర్గాల వారిని "అలరించినవే". సంవత్సరానికి 50 చొప్పున, 30 ఏళ్ళలో, 1500 ఆణి ముత్యాలు. బహుశా కొంత మంది వాళ్ళ జీవిత కాలం అంతా కలిపి కూడా అన్ని పాటలు చెయ్యలేరేమో ("Quality" విషయం మర్చిపోండి కాసేపు).

3) "నువ్వడిగింది ఏనాడైనా కాదన్నానా?:" ( Day to Day Challenges)

నేను ఫలాన సంగీతమే కూర్చగలను అని "రాజా" వైపు నుండి కాని, "ఇతను ఫలాన దానికే" అని దర్శక, నిర్మాతల వైపు నుండి గాని ఎటువంటి సందేహం లేనిది "రాజా" విషయం లోనే.

3.1) ఓ "రుద్రవీణ" ని మీటించి, ఓ "సింధుభైరవి" పలికించి, పెద్దలనే (KVM, MSV, SLR etc) మెప్పించాలన్నా, (Classical),
3.2) "నువ్వు లేక అనాథలం.." అంటూ షిర్డీ సాయి కి melody హారతులు ఇవ్వాలన్నా, (Devotional)
3.3) "మబ్బే మసకేసింది లే.." అని ఒ పడుచు పల్లె జంట ఆడుకున్నా, "పట్టి తెచ్చాను నేను.." అంటూ ఒ మరదలు పిల్ల పాడుకొన్నా (Folk),
3.4) "ప్రేమ లేదని, ప్రేమించరాదని.." అంటూ ఓ పిచ్చాడు, "మిడిసిపడే దీపలివి, మిన్నెగసి పడే కెరటాలివి.." అంటూ ఒ వెర్రాడు విలపించాలన్నా (Tragedy)
3.5) "చుట్టూ పక్కల చూడరా చిన్నవాడా.." అంటూ విలువలు కోల్పోతున్న సమాజాన్ని తట్టి లేపాలన్న, "ఒంటరి గా దిగులు పడకు నేస్తం.." అంటూ, వెన్ను తట్టాలన్న (Inspirational)
3.6) "కలికి చిలుక పలికే వేళ." అంటూ పక్షిబాష లో ప్రశ్నించాలన్నా (Special interest)
3.7) నిద్దురోతున్న "మురిపాల కృష్ణునికి ముత్యాల లాలి.." పాడాలన్నా, "కంటి నిండా నిదరోవే, చంటి పాడే జోలలోనే.." అంటూ రాగాల ఊయల ఊపాలన్నా (lullabies)
3.8) అడుక్కు తినే వారి లోనూ ఆవేదనలుంటాయంటూ బుద్ధుని ప్రబోధనలను "ధర్మం శరణం గచ్ఛామి, దానం శరణం గచ్ఛామి" అంటూ పలికించాలన్నా (Tatvaas)
3.9) "నా పరువం, నీకోసం.. " అంటూ కవ్వించినా (club songs)

ఇలా ఎన్నో.....రాసుకుంటూ పోతే, ఏ situation అయినా సరే, ఏ category అయినా సరే, ఏ కాలం నాటి సినిమా అయినా సరే, నేనెప్పుడూ "రాజ నే" అని నిరూపించుకున్న సంగీత దర్శకుడు ఆయన. మరి, గట్టి గా ఒక్క సినిమా లో 6 పాటలు కూడా హిట్ చెయ్యలేని వాళ్ళతో నా ఈయన్ని పోల్చేది?

4) "జెట్ స్పీడ్ పిల్లడో:" ( Fast & Accuracy)

వేగం.. ఈ ప్రపంచమే వేగం. క్షణాల్లో జరిగిపోవాలి పనులు. మరి ఎంత సమయం వుండాలి, ఎంత మందీ మార్బలం పని చెయ్యాలి? అనుకున్న ఫలితం రావాలి. మరి ఇవన్నీ, ఒక్క మనిషి తో, అంత

గా technology అభివృద్ధి చెందని రోజుల్లో (రికార్డింగ్ పరంగా), చేతిలో 50, 60 సినిమాలతో, రకరకాల దర్శకులుతో, వింత వింత కోరికలతో, ఆకట్టుకునే సంగీతంతో, నెగ్గుకువచ్చి మెప్పించాలంటే కష్టమే మరి. మరి ఇది ఎలా సాధ్యమయ్యింది రాజా కి?! ఈ ఉదాహరణ చదవండి.

"నా తదుపరి చిత్రం మ్యూజిక్ సిట్టింగ్స్ కూర్చుందాం అనుకున్నాం. ముందుగా ఇంటి కి వెళ్ళి కలిసి, కథ చెప్పి, సిట్టింగ్స్ కి డేట్స్ తీసుకుందాం అనుకున్నాం. నేను, కో-డైరెక్టర్ వెళ్ళాం. రాజా సారు పూజ చేసుకుంటున్నారు. వయొలెనిస్ట్ నరసింహన్ గారు, రాజా అసిస్టెంట్ కూడా వున్నారు. రాజా వచ్చి, కథ విన్నారు, పాట ఎక్కడెక్కడ కావాలి అన్నారు, చెప్పాను. ఏది ఒక్కొక్కటే చెప్పు అన్నారు హార్మోనియం ముందేసుకుని. ఒక్కొక్కటే చెప్పసాగాను, అసిస్టెంట్ ని నోట్స్ తెచ్చుకోమన్నారు.. 40 నిముషాల్లో ఫైనల్ నోట్స్ తో సహా 8 పాటలు OK అయిపోయాయి. డేట్స్ కోసమని వస్తే ఆయన పాటలే ఇచ్చేసారు. ఈ సినిమా క్రెడిట్ లో సింహభాగం ఆయనకే దక్కటం న్యాయం."

- దర్శకుడు P.వాసు, "చిన్నతంబి" 175 days విజయోత్సవ వేడుకలో.

ఆ చిత్రమే తెలుగు లో వచ్చిన వెంకటేష్ "చంటి". ఆ పాటలు 4 రాష్ట్రాలని ఎంత గా ఊపేసాయో ప్రస్తావించడం అనవసరం. ఇది ఒక ఉదాహరణ మాత్రమే ఇళయరాజా ఎంత వేగం గా పాట చెయ్యగలరో చెప్పటానికి.

5) "నీరు గారి పారిపోకు.." (BGM/Re-recording):

బొమ్మను చేసిన దర్శకుడి మనోభావాలకు, పాత్రధారుల కదలికలకు, ముఖకవళికలకు వన్నెలు అద్ది, జీవం తీసుకు రాగలగడం కత్తి మీద సాము లాంటిది. అదే re-recording (Background music). దురదృష్టవశాత్తు దీనికి తగిన ప్రాధాన్యం ఇచ్చే దర్శకులు, ప్రేక్షకుల సంఖ్య బహు స్వల్పం అవటం చేత, అంత గా గుర్తింపు కు నోచుకోలేదు ఈ విభాగం.

కాని, ఇటువంటి శాఖ ఈ మాత్రమైనా వెలుగు లోకి వచ్చింది అంటే, అది కేవలం కొద్ది మంది సంగీత దర్శకులు చేసిన వినూత్న ప్రయోగాల ఫలితమే. ఇటు దక్షిణాది 4 బాషల దర్శకులునుండి, అటు ఉత్తరాది హేమా హేమీల వరకు ముక్తకంఠం తో ఇది కేవలం ఈయనకే సాధ్యం అనిపించుకున్న ఒకే ఒక సంగీత దర్శకుడు "ఇళయరాజా" అనడం లొ అతిశయోక్తి లేదు. ఇది ఒకళ్ళు రాసేవి కావు, చెప్పేవి కావు, చరిత్ర నిరూపించిన సత్యం.

6) పాటలు ఇచ్చెయ్యడం తో మా పని అయిపోయింది అనుకునే సంగీత దర్శకుల కి తెలియకపోవచ్చు దాని విలువ ఎంతో, 6 నెలలు re-recording చేసి రిలీజ్ ని లేట్ చేసే వాళ్ళకి తెలియకపోవచ్చు, దాని కున్న శక్తి ఏమిటో. కాని, రాజా కి తెలిసింది ఏమిటో వినండి వీరి మాటల్లో.

"ఆవి నేను "సితార" తీసిన రోజులు. పూర్ణోదయా శ్రీరాములు గారు మద్రాస్ లో ప్రీవ్యూ వేసి పెద్దలందర్నీ ఆహ్వానించారు. అప్పటికి ఇంకా re-recording పనులు పూర్తి అవ్వలేదు. సినిమా చూసిన ప్రతి ఒక్కరూ, శ్రీరాములు గారిని భయపెట్టేసారు విశ్వనాథ్ గారి తో సహా. నేను, ఆయన కలిసి రీళ్ళు తీసుకుని వెళ్ళాం రాజా కోసం. సినిమా చూసినంత సేపూ ఏమీ మాట్లాడలేదు ఏవేవో

రాసుకుంటూ కూర్చున్నాడు. నాకయితే భయం ఈయన ఏమంటాడో అని. పూర్తి అవ్వగానే, ఒకటే అన్నాడు, మధ్యాహ్నం కల్లా అయిపోతుంది అని. ఆయన సహజం గా నచ్చకపోతే, "ఈ సినిమా ఇలా తీసుంటే ఇంకా బావుండేది" అంటాడు. అలా అనకపోవడం తో నాకు సగం ప్రాణం లేచివచ్చింది. ఇక మధ్యాహ్నం, ఒకొక్క రీలే వేస్తుంటే, ఒకొక్క దృశ్య కావ్యం కనిపించసాగింది ఆయన మ్యూజిక్ తో. మళ్ళీ నాలుగు రోజుల తర్వాత ఫస్ట్ కాపీ రాగానే, వేసాం ఇంకొక ప్రీవ్యూ. ఆ అద్భుతాని కి, ఆశ్చర్యం తో నోట మాట రాలేదు చాలామంది కి, ఇదేనా మనం అంతకు ముందు చూసిన సినిమా అని! అంత చక్కగా కూర్చాడు నేపథ్య సంగీతం. రిలీజ్ అయి అది సంచలనాలు సృష్టించింది, నన్ను నిలబెట్టింది
- దర్శకుడు వంశీ.
ఆ చిత్రమే "సితార".

"నేను ఏక కాలం లో రెండు సినిమాలు దర్శకత్వం వహించాల్సి వచ్చింది, పైగా నిర్మాతల వ్యాపార పరమైన కారణాల వల్ల ఒకే సమయానికి విడుదల చెయ్యాల్సి వచ్చింది. విడుదల తేదీ ప్రకటించేసారు. Re-recording పనులు ఇంకా పూర్తి అవ్వలేదు. రెండింటికీ రాజా నే దర్శకుడు. ఇక అయిందేదో అయ్యింది అనుకుంటూ ఆయన్ని కలవడానికి వెళ్ళాను. పరిస్థితి వివరించాను. మొదట సంశయించినా, అది ఒక సవాలు గా తీసికుని, రెండు సినిమాల లోని కీలక పాత్రలు, స్వభావాలు, సన్నివేశాలు అర్థం చేసుకుని, కేవలం ఒకటిన్నర రోజులో re-recording ముగించేసాడు. ఎంత వైవిధ్యాన్ని, అతి కొద్ది సమయం లో చూపగలిగాడో ఆ రెండు సినిమా లూ చూడండి మీకే తెలుస్తుంది. ఆ రెండు ఒకటే రోజు విడుదలై అఖండ విజయాన్ని సొంతం చేసుకున్నాయి.

అవి "రాక్షసుడు", "ఒక రాధ-ఇద్దరు కృష్ణులు" (02-OCT-1986)
- A. కోదండ రామిరెడ్డి, దర్శకుడు.

ఇలా రాజా re-recording గురించి చెప్పుకుంటూ పోతే ఒక పుస్తకం రాయొచ్చు. రాజ్ కుమార్ సంతోషి "Lajja" కోసం, BGM కేవలం రాజా తోనే చేయించుకోవాలని పడ్డ తాపత్రయం కూడా ఈ కోవలోనిదే. అలాంటి ఖ్యాతి వున్న సంగీత దర్శకుడు ఆయన.

"ఇళయరాజా re-recording చేస్తున్నాడంటే, తన సినిమా కాకపోయినా వెళ్ళి కూర్చుంటుండేవాడ్ని" అని ఒక బిజీ దర్శకుడు (అప్పట్లో) అన్నారంటే, చూడండి దానికి ఎంత పవర్ వుందో! అది ఎవరో కాదు, మన క్రియేటివ్ డైరెక్టర్ "వంశీ". ఆయన re-recording నుండి పుట్టిన పాటలు అనేకం అంటాడాయన. ఒకసారి "స్వాతి ముత్యం" కు re-recording చేస్తుంటే వెళ్ళి కూర్చున్నా, ఒక సిట్యుయేషన్ కి వాడిన థీమ్ నచ్చింది. అది "కనక మహాలక్ష్మి.." చేస్తున్నప్పుడు, డెవలప్ చేసి, పాట చేయమన్నాను. వినండి ఎంత గొప్ప గా మార్చాడో దానిని. ("ఏనాడూ విడివోని.." అనే పాట శ్రీ కనకమహాలక్ష్మి రికార్డింగ్ డాన్స్ ట్రూప్ సినిమా లో వినండి, అదే BGM స్వాతి ముత్యం కి). అలా ఎన్నో!

స్రవంతి రవికిషోర్ కి కలిగిన మరో అనుభవం చూడండి. "మహర్షి" సినిమా కోసమని మరో రెండు పాటలు అదనంగా చేయించుకుని తన దగ్గర పెట్టుకున్నారట. "నువ్వే కావాలి" సినిమా తీస్తున్నప్పుడు, క్లైమాక్స్ పాట ఎంతకీ అనుకున్న విధం గా రాలేదుట. అప్పుడు ఏదో కారణాల వల్ల, "మహర్షి" కోసం ఇళయరాజా చేసిన ఈ రెండు పాటల్లో ఒక పాట ఇంటర్ లూడ్స్ ని , పల్లవి నీ

ఉపయోగించుకుని, ఆ సినిమా కోసం "కళ్ళల్లోకి కళ్ళు పెట్టి చూడవెందుకు..." అనే పాట కంపోజ్ చేసారట.

ఈ రోజు వున్న so-called "BGM specialists" ఎంత వరకూ BGM కి న్యాయం చేయగలుగుతున్నారు? వెబ్ సైట్స్ లో రివ్యూలు చదవండి ప్రతి సినిమా కీ, ఆ సంగీత దర్శకుడు "అద్భుతమైన" నైపథ్య సంగీతం ఇచ్చాడు అని వుంటుంది. తీరా వెళ్ళేసరికి, 99 % చేసేదల్లా ఒకటే, ఆ సినిమా "టైటిల్" పట్టుకుని, దాన్ని లో మోడ్యులేషన్ లో ఒకసారి, హై పిచ్ లో ఇంకో సారి, లేదా "మూలిగే నక్క పై కొబ్బరి మట్ట పడ్డప్పుడు" చేసే విచిత్ర ధ్వనులు లాంటివి వినిపిస్తుంటారు.

ఉదాహరణ కి "ప్రేమికుడు" లో రఘువరన్ కనపడినప్పుడల్లా ఎక్కడో దూరం గా నక్క ఒక్కటే కూర్చుని ఏడుస్తున్న ధ్వని వస్తుంటుంది. మణిశర్మ సినిమా లో ఎక్కువ గా కనపడేది "సోనియా సోనియా" అంటూ కాంగ్రెస్ వాళ్ళు జపం చేసినట్టు, హీరో పాత్ర పేరు ని ఓ వంద మంది కోరస్ లో పిలుస్తుంటారు. ఇక SA రాజ్ కుమార్ గారు అయితే, "జీవకారుణ్య సంఘ సభ్యులంతా ఒకచోట కూర్చుని భజన చేస్తున్నట్టు" చాలా జాలి గొంతు లేసుకుని దీనం గా, "ఆ, ఆ, వు వూ" అంటూ మూలుగుతున్నట్టు పాడిస్తుంటారు కోరస్ లో.

6) "సాహసం నా పథం, రాజసం నా రథం.." (ప్రయోగాలు)

ప్రయోగాలు చేయ్యడం అంటే రాజా కి ఎంతో ఇష్టం. సాధ్యమైనంత వరకూ తన పాట లో ఏదో ఒక రకమైన ప్రయోగం చెయ్యాలి అనుకుంటాడు. పైపెచ్చు, instrumentation తో అనేక ప్రయోగాలు చేసిన సంగీత దర్శకుడు భారత దేశం లో బహుశా ఇతనొక్కడేనెమో అనిపిస్తుంది.

అతని సంగీతాన్ని నిశితం గా పరిశీలించిన వారికి బాగా తెలుస్తుంది, పిరియడ్ ని బట్టి, పిక్చర్ ని బట్టి, orchestra (instrumentation) మార్చేవాడు అని. మొదటి 10 ఏళ్ళలో డోలక్, తబలా, వీణ, హార్మోనియంలతో శాస్త్రీయాన్ని, తర్వాత ఫ్లూట్, పియానో, వయోలిన్ లతో లాలిత్యాన్ని, ఆపై ట్రంపెట్, సక్సాఫోన్, గిటార్ లతో తూర్పు-పశ్చిమ సంగీత సాగర సంగమాన్ని, టెక్నో బీట్స్ తో హైటెక్ ప్రపంచాన్నీ చూపించాడు 90 ప్రారంభం లో.

a) కమల్ హాసన్- Hey! Ram కోసం పడిన తిప్పలు తెలిసిందే కదా. పిక్చరైజ్ చేసిన పాటల కి లిప్ మూవ్ మెంట్ దెబ్బ తినకుండా అదే లెవల్ లో పాట కంపోజ్ చెయ్యటం ఎంత కష్టం? చేసాడు, మెప్పించాడు.

b) నిన్న గాక మొన్న, మన సురేష్ వర్మ పరిగెత్తాడు "పాటలు తీసేసాను, మ్యూజిక్ డైరెక్టర్ తో గొడవ అయ్యింది, పాటలు వెనక్కి తీసేసుకున్నాడు, మీరే దిక్కు" అని. "సాంబు" తయరయ్యింది అలా.

c) అది రాయల వారి కొలువు, రాజ నర్తకి, ఓ అబ్బాయి కోసం, కంప్యూటర్ కాలం నాటి కన్నెపిల్ల తో, పోరు కి సిద్ధమయ్యింది. విద్య లో పోటీ పడతారు, మరి ఎలా నెగ్గుకొస్తావో, ఏమో అని సింగీతం గారు సవాలు విసిరారు. "సురమోదము.." అంటూ "ఆదిత్య 369" లో Indo-Westren fusion చేసిన మేళవింపు వినండి.

d) ఈ పిల్ల హీరోయిన్ అవ్వాలని, ఆశలో బతకాలని వువ్విళ్ళూరుతుంటుంది, ఆ కుర్రాడేమో, ఈమె "శివ పూజ కు చిగురించిన సిరి సిరి మువ్వా" అనుకుంటుంటాడు. ఈ వేరియేషన్ ని ఒకే పాట లో చూపడం ఎలా? స్వర్ణకమలం చిత్రం లోని ఈ పాట వినండి. భానుప్రియ పాడే సన్నివేశాలు స్పీడ్ గా, స్టెప్స్ తో వుంటాయి, పాట లో బీట్స్ కూడా దానికి అనుగుణం గా వుంటాయి, ఆమె ఆశల కి తగ్గట్టుగా. వెంకటేష్ పాడేప్పుడు భానుప్రియ తో సన్నివేశాలు క్లాసికల్ గా, నాట్య బద్ధం గా వుంటే, అక్కడ రాజా సంగీతం శాస్త్రీయం వొలకపోస్తుంది

e) సంగీతం అంటే చెవి కోసుకునే "వావిలాల వరాలయ్య" గారి ఇంటి ని, ఇంట్లో వాళ్ళనీ విభిన్నం గా పరిచయం చేసుకోవాలనుకుంటున్నారా? "రండి రండి దయచేయండి.." పాట విని తీరాల్సిందే, పాత్ర స్వభావాన్ని బట్టి వాద్య పరికరం వాడి, ఒక "జుగల్ బందీ" చేస్తారు. ఉదాహరణకి పోస్ట్ మేన్ ఇంటి ముందు రాతి మెట్లు దిగుతుంటే హార్మోనియం మెట్లు దిగుతున్నట్టు, చిలక పలుకులు రాగం "కీరవాణి" అంటూ తనకి ఇష్టమైన రాగం లోకి వరుస మార్చిన (ఇళయరాజా ఫేవరెట్ రాగం "కీరవాణి".), "సునకమైనా పలుకు కనకాంగి రాగాన" అంటూ ఎన్నో చిత్రాలు చేస్తాడు "రుద్రవీణ" పాట లో.

f) అసలు ఎలాంటి టెంపో లేకుండా, నేరు గా పాట లోకి దింపి మత్తెకించిన "రేగుతున్నదొక రాగం,," విని తీరాల్సిందే కదా "డాన్స్ మాస్టర్" లో.

g) "మాటే రాని చిన్నదాని.." అంటూ SPB ని ఆపకుండా మాటాడించి (పాడించి), మనల్ని ఆడించిన "ఓ! పాపా లాలి" ప్రయోగం కాదంటారా?

h) మీకే కాదు, మాకూ తెలుసు మీ విద్యలు అంటూ "పాట కు పాట something something" తో Michel Jackson కి చేసిన Indianized counter attack లు (ఈ పాట పల్లవి చివర లో "పోరా పో.." అన్న తర్వాత వినిపించే బీట్స్ MJ చేసిన BAD ఆల్బం లోని పాట విని, అలాంటిదే ఎందుకు క్రియేట్ (కాపీ కాదు) చెయ్యకూడదు? అని చేసిన పాటట (- ఇళయరాజా స్వగతాలు నుంచి) ఈ పాట "అంజలి" లో వినండి.

ఇలా ఎన్నో, ఎన్నెన్నో ప్రయోగాలు..కానీ, ఆ దాహం తీరేనా తనకి, బహుశా లేదేమో!?

7) "నీ వెంటే నేను వుంటా..చూస్తున్నా వోరకంట.." (Copy Cats)

కాపీయింగ్ అనేది మన భారతీయ చిత్రాలకు అత్యత ప్రీతికరమైనది. అన్ని విభాగాల మాదిరే సంగీతం లోనూ ఎవరో ఒకరివి, ఎక్కడో తస్కరించడం, ఇక్కడ సత్కారం పొందడం మామూలే! కొన్ని సార్లు Inspiration పేరు తో, కొన్ని సార్లు దర్శక నిర్మాతల వొత్తిడి కారణం గా అంటూ కారణాలు చెప్పుకున్నప్పటికీ , కాపీ కింద జమ కట్టడమే అవుతుంది. మరి అలా అసలు చెయ్యకుండా ఎవరైనా సంగీత దర్శకుడు వున్నాడంటే, అది మనకి గొప్ప విషయమే.

ఇళయరాజా కూడా దీనికి మినహాయింపు కాదు.

మరి అయితే ఏమిటీ ఈయన గొప్ప? వస్తున్నా, మనుషులు అన్నాక అందరూ తప్పులు చేస్తారు, ఏదో ఒకటో, రెండో తప్పులు చేసినవాడ్ని సమాజం మంచి వాడు అన్నట్టు, లేదా తక్కువ పాపాలు చేసిన వాడు ఆటోమేటిక్ గా పుణ్యాత్ముడు అయినట్టు, "రాజా" నూటికి 95 పాళ్ళు ఒరిజినాలిటీ తో ప్రత్యేక కేటగిరీ లో వున్న అతి కొద్ది సంగీత దర్శకులలో ఒకడు గా మిగిలిపోయాడు.

కోర్ట్ సాక్ష్యం లేనిదే నమ్మదు అన్నట్టు, ప్రతి జడ్జ్ మెంట్ వెనుకా బలపరిచే కారణాలు కావాలి. ఇవిగో అవి ..

సహజం గా copying జరిగే విధానాలు అనేకం
7.1) పాశ్చాత్య సంగీతం ఎధాతధం గా అనువదించడం
7.2) పాశ్చత్య సంగీత ప్రభావం తో సమకూర్చడం
7.3) దేశీయ దర్శకుల నుండి దిగుమతి చేసికోవడం
7.4) ప్రాంతీయ మాండలికాలలో వాడుకలో వున్న వరుసల ను సవరించడం
7.5) సిగ్గు, మొహమాటం లేకుండా వాడేవడో చేసింది, వీడి పేరేసుకుని, కోర్ట్ లో కొట్టుకుచావడం

ఈ రచయిత కి తెలిసినంత వరకూ...ఇళయరాజా విషయం లో
7.1) పాశ్చాత్య సంగీతం యధాతధం గా అనువదించడం - 0%

7.2) పాశ్చాత్య సంగీత ప్రభావం తో సమకూర్చడం - 15% (అంజలి, చిత్తుకురవి (తమిళం), మైకేల్ మదనకామ రాజు మొదలైనవి)

7.3) దేశీయ దర్శకుల నుండి దిగుమతి చేసుకోవడం - 1%

7.3.1) యుగంధర్ (1980) సినిమా లోని "ఒరబ్బా వేసుకున్నా కిళ్ళీ", "నా కోసమే మీరొచ్చారు", యూనిట్ బలవంతం కారణం గా యదాతధం గా తీసుకోవడం జరిగింది. మిగిలిన పాటలు తను చేసినవే ("నా పరువం, నీ కోసం", "ద ద ద, దాస్తే దాగేదా").

కొందరు రాజా కి దగ్గర వాళ్ళు దీని పై ఇచ్చిన వివరణ ఏమిటంటే, "అది అతని కెరీర్ ప్రారంభం (1976-1980), తెలుగు లో ఇంకా ఎక్కువ చెయ్య లేదు 2,3 తప్ప, పైగా NTR లాంటి పెద్ద హీరో! ఒప్పుకోక తప్పింది కాదు.." అని. ఏది ఏమైనా, వాడుకున్నది వాస్తవం.

ఇంకో ఉదాహరణ చూడండి, ఎంత contrasting గా వుంటుందో అదే period లో జరిగినది. అదే మరి industry అంటే, పెద్ద తలకాయలు అంటే.
7.3.1.1) రామచిలుక: ఇళయరాజా మొదటి చిత్రమైన "అన్నక్కిళి (తమిళం)", పాటల విషయం లొ industry లో పెద్ద దుమారం లేపింది. అప్పటి వరకూ Hindi పాటల పై ఆధారపడిన తమిళ శ్రోతలకి వెర్రెక్కించాయి ఈ పాటలు. అలా మొదటి ఆల్బం పెద్ద హిట్ గా నిలిచింది. సినిమా కూడా పెద్ద హిట్ అవ్వడం తో, తెలుగు లో రంగనాథ్, వాణిశ్రీ జంట గా తీద్దామని నిర్ణయించి, ఇళయరాజా కే

అప్పగిద్దామనుకున్నారు. కానీ "అవే పాటలు" అయితే నేను చెయ్యను అని ఖరాఖండీ గా చెప్పారట. ఎంతకీ రాజీ కి రాకపోయేసరికి ఇళయరాజా గురుపైన GK వెంకటేష్ గారికి ఆ బాధ్యతలు అప్పగించడం, ఆయన యదాతథం గా ఆ సూపర్ హిట్ గీతాలను తెలుగు లోకి అనువదించడం జరిగింది. తెలుగు లోనూ ఆ రెండు పాటలు బహుళ ప్రజాదరణ పొందాయి. అవి "రామచిలుకా పెళ్ళికొడుకెవరే", "మామయ్య వస్తాడనట, మనువాడి పోతాడనట". కానీ "యుగంధర్" సినిమా కి తప్పలా ఇక.

7.3.2) తేజాబ్ లోని "సో గయా యే జహా.." అనే పాట ప్రేరణ తో చేసిన "కేలడి కణ్మణి" అనే తమిళ పాట, K.బాలచందర్ రఘు, సితార లతో తీసిన "పుదు పుదు అర్థంగళ్" అనే చిత్రం లోనిది. మొదటి రెండు లైన్లు మాత్రమే ఆ పాటని పోలి వున్నట్టు అనిపిస్తాయి. అంతకి మించి పోలికే లేదు. ఈ పాట వినకపోతే, వెతికి వినండి, IR-SPB కాంబినేషన్ లో వచ్చిన వందల కొద్దీ పాటల్లో Top10 లో వుండదగిన పాట. ఈ పాటనే, అంటే ఇళయరాజా చేసిన పాటనే, "ఒక స్వరాక్షరం కూడా పొల్లు పోకుండా", ఆనంద్-మిళింద్ జంట సల్మాన్ ఖాన్ నటించిన "బాగీ" చిత్రం లో "చాందినీ రాత్ హై, తూ మెరే సాత్ హై" అని చేసి హిందీ పాటల శ్రోతల మెప్పు కొట్టేసారు. అదే సినిమా లో ఇంకో పాట కూడా (గుర్తులేదు), "ఘర్షణ" లోని "రాజ, రాజాధి రాజాధి రాజ.." పాట కు నకలు.

7.3.3) "ఖోయ ఖోయా చాంద్.." అంటూ మొహమ్మద్ రఫీ గారు పాడిన పాట, (బహుశా సలీల్-చౌదరీ అనుకుంటా సంగీతం), ఆ పాట ప్రేరణ తో, "ఓహో హో హో! కాల మేఘంగళ్, కవిథై పాడుగళ్.." అనే తమిళ పాట, S.జానకి పాడారు, చిత్రం గుర్తులేదు. ఇది అంటే కేవలం మొదట్లో హమ్మింగ్ తప్ప, ఇంకేదీ మనకి పోలిక కి కనపడదు.

7.4) ప్రాంతీయ మాండలికాలలో వాడుకలో వున్న వరుసలను సవరించడం -5%

7.4.1) పుష్పవనం కుప్పుస్వామి అనే తమిళ జనాపద గీతాలకు ప్రసిద్ధి గణించిన వ్యక్తి పాటలను కొన్నింటిని వాడుకున్నాడని ఒక "ఆరోపణ",. ఎంత వరకూ వాస్తవమో తెలియదు.

7.4.2) "పద్మా సుబ్రమణ్యం" అనే ఇంకో గాయకురాలు కోర్ట్ కి వెళ్ళింది కేవలం "ఒకే" పాట విషయం లో, కానీ నిరూపణ జరగలేదు.

7.5) సిగ్గు, మొహమాటం లేకుండా వాడెవడో చేసినది, పీడి పేరేసుకుని, కోర్ట్ లో కొట్టుకుచావడం-0%

అంటే, 20% పాటలు బహుశా కాపీ అనుకుందాం, 80% ఒరిజినాలిటీ ని చూపించిన "రాజాధిరాజు". 900 సినిమా లలో 80% ఒరిజినాలిటీ ని మెయింటెయిన్ చెయ్యటం, అంటే, 40 టెస్టు ఆడి 29 సెంచురీలు చేసిన బ్రాడ్ మేన్ రికార్డ్ అంత గొప్ప! పట్టు మని 25 సినిమా లు కూడా పూర్తి చెయ్యని పద్మశ్రీ లూ, so called మెలొడీ కింగ్ లూ, 50% ఒరిజినాలిటీ చూపించగలిగితే గొప్ప! మరి అందుకే ఆయన "ఇసై (సంగీత) జ్ఞాని".

మరి, ఈయన పాటలు కాపీ చేసిన వారి లిస్ట్ ఇస్తే, కొండపీటి చాంతాడు అంత అవుతుంది. ఒక రకం గా "ఆనంద్-మిళింద్" Xerox machine లాగ పని చేసారు బాలీవుడ్ లో IR పాటలకి. గొప్పతనం

ఏమిటంటే, వీళ్ళు ఓపెన్ గానే ఒప్పుకోవడం. మచ్చు కి కొన్ని.. అలానే అను-మలిక్, కొంత వరకూ నదీమ్-శ్రవన్.

a) తు తు తు తారా..(బోల్ రాధా బోల్)
b) బాఫీ
c) దిల్ (హమ్ నే ఘర్ చోడా హై)
d) హౌలే హౌలే దిల్ డోలే (అంగరక్షక్)
e) ధక్ ధక్ కర్నే లాగా (బేటా)
f) పాయలే చున్ మున్ చున్ మున్ (విరాసత్)
g) గల్యాత్ సంకలీ సోన్యచి (దిల్ హై కె మాన్తా నహి)

ఇదేమంత విచిత్రం అనిపించదు, కొన్ని కారణాల వల్ల శ్రీ KV మహాదేవన్ వంటి కర్నాటక్ సంగీతం పై ఎంతో పట్టున్న మహానుభావులే ఆ పని చేసారు.
1) "ముక్కు పుడక" (భానుచందర్, సుహాసిని, విజయశాంతి) చిత్రం లోని "చిగురు చిగురు గా చిగురు మెత్త గా.." అనే పాట, "పనివియు మరవలం.." అనే తమిళ పాట కు నకలు. ఇది కార్తీక్ నటించిన "నిలవెల్లం సిథ్య" అన్న చిత్రం లోనిది. ఇది సుహాసిని తన all time favourite song గా పేర్కొనడం ముదావహం.

2) 1990 లో "నారీ నారీ నడుమ మురారి.." అని బాలకృష్ణ తో తీసిన చిత్రం లో "ఏం గాలో తరుముతున్నది" అనే పాట "ధర్మపత్ని" (1984) అనే తమిళ సినిమా లో "నాన్ పేసుం సెవ్వంగి పువ్విదు" అన్న పాట కి నకలు.

ఇటీవల చెన్నై లో జరిగిన ఇళయరాజా స్వర విభావరి లో ఈ పాట ని "once more" అంటూ "మూడు సార్లు" పాడించారు అని "హిందూ" లోనో, "IEXP" లోనో చదివినట్టు గుర్తు. రెండూ వినండి, ఇద్దరూ గొప్ప స్వరకర్తలయినా, Instrumentation లో ఇళయరాజా ఎందుకు మామ గారి కన్నా అధికుడో అర్థమవుతుంది.

ఇక మన ప్రస్తుత సంగీత దర్శకుల గురించి ఒకళ్ళు ప్రత్యేకం గా రాయక్కరలేదు. IR ప్రతి పాటా వీళ్ళకి ప్రాణం పొస్తూనే వుంటుంది.

8) "అదే నీవు, అదే నేను, అదే గీతం పాడనా.." (Recycling)

ప్రతి మ్యూజిక్ డైరెక్టర్ ఇబ్బంది పడేది ఇక్కడే. ముఖ్యం గా నేటి తరం దర్శకులకి ఇది వెన్నతో పెట్టిన విద్య! మొదటి 4,5 సినిమాలు ఆహా, ఓహో అనిపిస్తారు మన చేత. ఇక అక్కడనుండి మొదలవుతుంది అసలు బాగోతం. కొత్తవి సృష్టించలేడు, పాతది అదే పాట వాడలేడు. ఇలాంటి సంక్షోభం లోంచి పుడుతున్నవే నేడు మనం వినే పాటలు. ప్రతి పాటా అంతకు ముందే విన్న ఫ ీలింగ్ కలుగుతుంటుంది అంటే కారణం ఇదే. Instrumentation మార్చడం రాదు, experimentation చెయ్యడం తెలియదు, తెలిసిందల్లా ఏ పంజాబీ డాభా లోనో, అస్సామీ అడవి ప్రాంతాలలోనో వినిపించే సంగీతం బిట్లు తీసుకొచ్చి కలిపి కొట్టడం. అందుకనే 10,15 సినిమా ల

తరవాత కనపడరు మనకీ hotshot మ్యూజిక్ డైరెక్టర్స్!

మరి కొంత మంది, సిర్మాత, దర్శకుడు గుర్తు తెచ్చుకునే లోపు, రికార్డింగ్ కూడా పూర్తి చేసి ఇచ్చేసి వస్తారు! SA రాజ్ కుమార్ గారి పాటలు పినండి (అన్నీ మెలొడీ లే నట, ఆ మధ్య చిరంజీపి ఏదో ఆడియో సభ లో అంటే పిని నవ్వుకున్నాను!). సూపర్ గుడ్ RB చౌదరి గారికి, పిక్రమన్ కీ ఈయన అంటకట్టిన పాటలు అన్నీ అలానే వుంటాయి. "అరే! ఇదే కదా ఇంతకు ముందు నువ్వు ఇచ్చిన ట్యూన్ అంటే, సిజమే కానీ అది కథానాయిక సంతోషం గా వున్నప్పుడు పాడుకునే పెర్షన్, మరి ఈ రెండో పాట అలానే వుంది గా? లేదు లేదు, ఇది హీరో ఆమె గురించి బాధపడుతూ పాడుకునేప్పుడు కోరస్ లో తేడా గమసించండి, పాట మారింది అని మీరే వొప్పుకుంటారు" అని అంటకట్టేసిన రకం! ఇలా అనిపిస్తాయి నాకయితే. ఇక, ఆ కోరస్ చూస్తే, ఈయన బాణీలు అన్నీ ఏదో హాస్పిటల్ వార్డ్ లో కట్టినట్టు వుంటాయి, కోరస్ గాంగంతా చాలా జాలిగా, అన్నం తిని పది రోజులైన వాళ్ళ లాగ, ముక్కు లెగబీలుస్తూ పాడుతుంటారు.

కోటి - EVV ల మధ్య కూడా ఇలాంటి పే ఒకటి, రెండు జరిగాయి (ఇంట్లో ఇల్లాలు - వంటింట్లో ప్రియురాలు, మాపిడాకులు, ఆయన కిద్దరు సినిమా లో మెలొడీ డ్యూయెట్లు అన్నీ ఒకటే పాట లా వుంటాయి) RP, తేజా కి చేసినా, చక్రి ఇంకొకరికి చేసినా, దేపి కి ఏపీ రాక చేస్తున్నా, ఇంచు మించు ఇలాంటిపే.

నాకు ఈ పిషయం లో "చక్రవర్తి" చాలా గొప్ప గా కనిపిస్తారు. ఆయన ఇళయరాజా లా దాదాపు 900 సినిమాలకి చేసారు. పేరియేషన్ చూపించలేకపోయినా, experiment లు చెయ్యలేకపోయినా, అన్నింటినీ commercial hits చెయ్య గలిగారు, popular పాటలు చెయ్యగలిగారు. మరీ, ఈ తరం వాళ్ళు ఒక్క ఆల్బం హిట్ చెయ్యడానికి పడుతున్న శ్రమ చూస్తుంటే, ఆయన ఎంత గొప్ప వాడో అర్ధమవుతుంది. చాలా మంది, తొందరపడి ప్రతి హిట్ మ్యూజిక్ డైరెక్టర్ నీ ఇళయరాజా తో పోల్చేస్తుంటారు. ఇళయరాజా తో కాదు, చక్రవర్తి గారి ప్రతిభ లో సగం లేదు పీళ్ళకి అని నా నమ్మకం. మరి ఇళయరాజా పాటల్లో ఎన్ని మనకి మళ్ళీ పింటున్న పాటలే అనిపిస్తాయి ఆయన 6000 పాటల్లో?

ఓ 10% వుంటాయేమో (అదీ డవుటే). అదీ తేడా, "పద్మశ్రీ" కి కూడా పేరు ని పరిగణ లోకి తీసుకోని ఓ అద్వితీయ సంగీత దర్శకుని అరుదైన రికార్డ్ భారతీయ చలన చిత్ర చరిత్ర లో.

-------------------------------------------------------------------------------------------------------
--

Part 2: "అపనింద రాగాల మేలా"

1) ఇళయరాజా గర్విష్టి, ఎంతో అహంకారం, మాట పినడు, లెక్క చెయ్యడు, చిన్న చూపు చూస్తాడు, ఇంకా ఏపేవో అంటుంటారు. ఇందులో ఎంత వాస్తవం వుంది అన్నది పక్కన పెడితే, అసలు మనం సిజంగా ఇవి పట్టించుకోవాలా ఒక కళాకారుడిని ఇష్టుడ్డప్పుడు? అనిపిస్తుంది. అవును, "మునమేలనోయి.." అన్న పాట, పిశ్వనాథ్ మాట పింటూ చేసాడో, అన్నం తింటూ చేసాడో నాకెందుకు, పాట నచ్చింది కదా, ఇంకేంటీ బాధ పీళ్ళకి?" అని అడగాలనిపిస్తుంది "పినయం తో కూడిన పిద్య" రాణిస్తుంది, కాదనరు. ఇతనికి పినయం లేదు అన్న పిషయం, అతనితో ఓ 10

సినిమాలు చేసి, maximum hits తెచ్చుకున్న తరువాత కానీ అర్ధం కాలేదా ఈ విమర్శకదర్శక బ్రహ్మలకి? ఒక వ్యక్తి తో పని చెయ్యటం కష్టం గా వున్నప్పుడు, లేదా అభిప్రాయ బేధాలు వచ్చినప్పుడు, సాధ్యమైనంత త్వరగా తప్పుకోవాలి. (ఈ విషయం లో మణిరత్నం ని అభినందించక తప్పదు), కానీ ఇలా "ఏరు దాటాక..."

2) ఇక journilist మిత్రులు మోపే అభియోగం "మమ్మల్ని పట్టించుకోడు, మాకు interview లు ఇవ్వడు, తలబిరుసు, ఒళ్ళంతా పొగరు". OK, మీ పత్రిక circulation పడిపోదుగా? చేతయితే, ఇదే చేదుగా రాసి, ఇండస్ట్రీ లో అతనికి అవకాశాలు లేకుండా చెయ్యొచ్చుకదా (అప్పట్లో)? అవన్నీ చెయ్యలేనప్పుడు ఈ ఊకదంపుడు ఉపన్యాసాలు ఏల మిత్రమా? ఎంతోమంది మేము ఇస్తాం ఇంటర్వ్యూలు, మాతో ముఖా-ముఖీ ప్రచురించండి అంటూ మీకు సభాముఖంగా మొత్తుకునే వాళ్ళు వున్నారు కదా, ఈయన వెనుకే పడాలా?

3) ఇళయరాజా మీద మరో అభాండం "సాహిత్యం" లోని సాత్వికతని భూస్థాపితం చేసాడు అని. తను ప్రవేశ పెట్టాక పోయినా, అమలు చేసిన విధానమే ఈ "ముందు ట్యూన్-తర్వాత పాట". తను వున్న సిట్యుయేషన్ కి, అలా చెయ్యడమే తనకి న్యాయం అనిపించి వుండొచ్చు లేదా తన పని ఈజీ అయివుండొచ్చు. 4 బాషల్లో, సంవత్సరానికి 50, 60 సినిమా లు చేస్తున్న రోజులవి. ఎంత మంది దగ్గర అని కూర్చుని, పాటకి బాణీ కడతాడు? డబ్బే ప్రపంచమైన ఈ లోకం లో, పైగా సినిమా ఇండస్ట్రీ లో "విలువలు" గురించి మాట్లాడటం, ట్యూన్స్ ని ఇచ్చి లిరిక్స్ రాయమనడమా "సాహిత్యపు" విలువలు కరువవుతున్నాయి అని విలపించడం హాస్యాస్పదం. అయినప్పటికీ, ఎన్నో "మంచి" సాహిత్యం విలువలున్న పాటలే వచ్చాయే తన స్వరాలకి.

4) ఇక ఇతన్ని విమర్శించాలని తెగ ఉబలాట పడిపోయే మరో తెగ "AR రెహమాన్" ఫాన్స్ సంతతి! AR రెహమాన్ అనే పేరే ప్రత్యేకంగా వాడటానికి కారణం, రాజా తరువాత అంతటి ఖ్యాతిని ఆర్జించింది ఇతనే కాబట్టి. "Craze లో రాజా ని మించిపోయాడు", "మంచో /చెడో, కొత్త ట్రెండ్ సృష్టించాడు", "దానికి ప్రజనీకం అమోదం తెలిపేసారు", "అంతర్జాతీయ స్టార్ అయికూర్చున్నాడు", "లెక్కలేనన్ని అవార్డులూ, రివార్డ్ ల గ్రహీత", ఇవన్నీ ఒప్పుకుంటున్నపుడు, ఇంకేంటీ గొడవ అనుకోవచ్చు. వుంది, అదే రాజా అభిమానులకి నచ్చనిది. "క్వాలిటీ". ఇళయరాజా అభిమానులు మెచ్చే క్వాలిటీ అన్నది ARR దగ్గర లేదు అన్నది మిగిలిన వారికి ఎలా వినిపించ్చినా, అది మాత్రం మాకు వాస్తవం. ఇళయరాజా, ARR ఫాన్స్ ల మధ్య "క్వాలిటీ" అనే పదాన్ని కరెక్ట్ గా నిర్వచించగలగడం ఏ ISO కీ, CMM లెవెల్స్ కీ కూడా అందని ద్రాక్షే.

ఎందుకంటే, ఇళయరాజా సెట్ చేసిన స్టాండర్డ్స్ అలాంటివి, పైన పార్ట్ 1 లో చెప్పినవి. అందులోని 8 పాయింట్స్ లో ఏ ఒక్క పాయింట్ ARR కి భూషణం కాలేకపోయింది కనుక. ప్రజాదరణ పొందటం ఒక్కటే కొలమానం అనుకుంటే, దానికి చాలా మంది వుంటారు. బహుశా "కౌరవ పాండవులు" కూడా ఇంత ఘోరంగా కొట్టుకుని వుండరు. ఇళయరాజా తో "కంపారిజన్" అనే గ్రౌండ్ లో ARR ని కాంపౌండ్ గేట్ దగ్గరకి కూడా రానివ్వరు నిజమైన "రాజా" అభిమానులు.

----------------------------------------------------------------------------------------------------

Part 3: నా టాప్ 25 "ఇళయరాజా" గీతాలు:

"రాజా" గురించి రాయలన్నా, మాట్లాడాలన్నా రోజులు చాలవు. ఆయన పాట తో అనుబంధం "నిరంతరమూ వసంతములే". అలా హాయిగా సాగిపోతూనే వుంటుంది. మా ఆవిడ "రిటైర్ అయిన తరువాత ఆడియో రికార్డింగ్ సెంటర్ పెడతారా?" అని వ్యంగ్యంగా అన్నా, " మీ పిల్లలకి, ఇవేరా నే సంపాదించిన స్థిరాస్తులు అంటూ నీ IR collection ఇస్తావా ఆస్థి పంపకాలప్పుడు?" అని మిత్రులు వేళాకోళం ఆడినా, "అన్నయ్యా, నీకెందుకు ARR మీద అంత కచ్చి? అంటే, కాదు ఇళయరాజా మీద "పిచ్చి" అంటూ పిన్ని కూతురికి సమాధానం చెప్పుకున్నా... అన్నీ, "ప్రాణం" పైకి లేపే తన పల్లవి కోసమే!

100 ఫేక్ resumes లో ఒక గ్రేట్ resume వెతకటం ఎంత కష్టమో, 1000 పైగా వున్న ఆణి ముత్యాల్లో ఓ 25 స్వాతి ముత్యాలని ఏరటం కూడా అంతే కష్టం. అయినప్పటికీ నేను మెచ్చిన టాప్ 25 గీతాలు, కొన్ని ఇక్కడ ఇచ్చే ప్రయత్నం చేసాను. మంచివి మరి కొన్ని గుర్తుకి రాను వుండకపోవచ్చు. తమిళ పాటలు, డబ్బింగ్ పాటలను, ఎంచకపోవడం కేవలం రీడెర్స్ సౌలభ్యం కోసమే, అన్యధా భావించవద్దు.

1) "లలిత ప్రియకమలం" (రుద్రవీణ)
*లలిత అన్న పేరుగల అమ్మాయిని ప్రేమించిన కథానాయకుడు ఆమె పేరుతో గల రాగం లోనే చేసిన అద్భుత ప్రయోగం.
*చరణాలు గమనించండి ప్లే బేక్ సింగర్ లు ఇద్దరూ (చిత్ర, KJY) "అంత్య" విరామం లేకుండా, ఏమాత్రం పిచ్ తగ్గకుండా అందుకుంటూ వుంటారు (పోతే పాడుతున్నట్టుగా). ఆరోహణ" లో సాగే ఓ ఆహ్లాదకర ప్రణయ గీతం

2) "మాట రాని మౌనమిది".(మహర్షి)
*చరణాల లో ఇంటెర్లూడ్స్ వాడిన విధానం గమనించండి. మొదటి దానిలో, "ట్రంపెట్" విన్యాసాలు విని తీరాల్సిందే, ఇక రెండో చరణం లో "డ్రమ్స్" వేటికి అవే పోటీ పడతాయి

3) "ఊర్వశి సేవ్యా..- Sanskrit Disco" (మహర్షి)
* Interludes లొ Trumpet విందు భోజనం

4) "రాముడు అనుకోలేదు" (రాజ్ కుమార్)
* చక్కటి మెలొడీ, మంచి సాహిత్యం

5) "రాసలేల వేళ" (ఆదిత్య 369)
* Flute సలాడ్

6) "కీరవాణి చిలకలా" (అన్వేషణ)
* అది వీణా నాదమో, voilen విన్యాసమో తెలియదు కానీ, పాట ప్రారంభమే ఓ అమృత ప్రవాహిని.

7) "వయ్యారి గోదారమ్మ" (ప్రేమించు-పెళ్ళాడు)

* స్వీట్ మెలొడీ
* Voilen చమక్కులు

8) "కన్నెలేడీ" (చైతన్య)
* క్లబ్ సాంగ్స్ లో కూడా తన instrumentation పనితనాన్ని చూపిన పాట
* చరణాల లో పదాలని విరిచి పాడుతున్నా (నీ..లయ..ప్రియా..ఇదేరా, నీ, సృతి, మతి, చెడే వేల) శైలి కూడా మెలొడీనే కదా

9) "ఆకాశం ఏనాటిదో" (నిరీక్షణ)
* పాట కి, instrumentation కీ synchronization చెయ్యడం ఎలానో చూసి నేర్చుకోవలసిన పాట
* S జానకి - IR ల combination లో గుర్తుండిపోయే పాట

10) "కు కు చికు చికు" (సంకీర్తన)
* జానపదాన్ని అనే పాలని, మెలొడీ అనే చక్కెర ని కలిపి చేసిన కమ్మని కాఫీ

11) "తీగనై మల్లెలు" (ఆరాధన)
* ఎప్పుడైనా కొద్దిగా నీరస పడితే అయిన వాళ్ళ విషయం లో, నన్ను ఆ మూడ్ లోంచి బయటకు పడేసే శక్తి వున్న పాటల్లో ఇది ఒకటి

12) "ఎన్నో రాత్రులు" (ధర్మక్షేత్రం)
* దప్పులు "డబ డబ" వాయించటమే బీట్స్ అనుకునే వాళ్ళు, విని తీరాల్సిన పాట ఇది.

13) "నిరంతరమూ" (ప్రేమించు-పెళ్ళాడు)
* వీణ తో కంపోజ్ చేసిన inter-ludes వినండి రెండో చరణం మొదలు లో. ఆ చిన్న బిట్ చాలు, తన కి ట్రడిషనల్ instruments మీద ఎంత పట్టు వుందో చెప్పడానికి
* వంసీ-IR ల కాంబినేషన్ లో వచ్చిన రసగుళికల్లో ఓ అమృత తునక

14) "పొరపాటిది, తడబాటిది" (లేడీస్ టైలర్)
* ప్రారంభాన్ని (నకీ నుండి పల్లవి) కి ప్రేమ తో కుదేలు, మధ్య లో voilen చప్పుళ్ళు అదే పది వేలు.

15) "వేదం! అణువణువున నాదం" (సాగర సంగమం)
* Classic

16) "మిన్నంటి సూరీడు" (సీతాకోక చిలుక)
* అరుదైన రాగం (పున్నాగ వరాళి) లో చేసిన కన్నెపిల్ల అలజడి
* మెలొడీ, rytham రెండూ జోడు గుర్రాల్లా పరిగెడతాయి ఈ పాటలో

17) "ఏవేవో కలలు కన్నాను" (జ్వాల)
* చక్కటి భావుకత తో కూడిన ఇంకో మంచి మెలొడీ

18) "మౌనమేలనోయి" (సాగర సంగమం)
* నీ ముందు "ఆస్కార్" లు అయినా "తిరస్కార్" లే!

19) "ఏకాంత వేళ" (అన్వేషణ)
* ప్రాస తో చేసిన పద ప్రయోగం, శ్వాస తీసుకునేలోపు తన చమక్కులు వినిపిస్తుంది.

20) "ప్రేమ ఎంత మధురం" (అభినందన)
* ప్రీలూడ్ లో Piano పలకరింపులు వినండి, ఒళ్ళు పులకరించి పోతుంది

21) "కోనలో సన్న జాజి మల్లి జాజి" (మహర్షి)
* మరో గొప్ప అంత్య పద ప్రయోగం
* ఇది పూర్తిగా గుర్తు లేదు కానీ, "2/2" లో చేసిన అతి కొద్ది పాటల్లో ఒకటి అని SPB గారు "పాడుతా తీయగా" కార్యక్రమం లో 1996 లో చెప్పినట్టు గుర్తు.

22) "వెన్నెల్లో గోదారి అందం" (సితార)
* రాసా"వేశాన్ని", కథానాయకి "ఆవేదనని" కలబోసి చేసిన నివేదన.
* Voilen విన్యాసాలు షరా మామూలే కదా

23) "మంగళప్రదాయ జ్యోతి (అందెల రవమిది)" (స్వర్ణ కమలం)
* "ఓం నమఃశివాయ" అనే మంత్రాన్ని విపులీకరించిన స్వరవిధానం వినండి
* వాణీజయరాం-IR ల combination లో వచ్చిన వజ్రపు తునక

24) "ఓ! పాపా లాలీ" (గీతాంజలి)
* ఏ కోణం నుంచి విన్నా, చూసినా అద్భుతమైన మెలొడీ నే కదా

25) "ప్రియతమా, తమ సంగీతం" (ఆలాపన)
* రాజా all rounder ప్రతిభ కీ, జానకి husky గాత్రానికీ పద్ద జోడు మద్దెలు.

Part 4: కృతజ్ఞతలు

ఈ article లో పాటల, సినిమాల లేదా రాగాల విష్యం లో ఎక్కడైనా తప్పులు దొర్లినా, వాటిని సరిదిద్దుతారని అనుకుంటున్నాను. అలానే, ఏదైనా చర్చించదలుచుకున్నా, నేను ఎప్పుడూ సిద్ధమే ఆ "చర్చ" వ్యక్తిగత దూషణలకీ, అనవసర విష్యాల జోలికీ వెళ్ళనంత వరకూ.

వేరే సంగీత దర్శకుల అభిమానులు బాధపడి వుంటే, "ఇది పార్థూ అభిప్రాయం లే" అని దులిపేసుకోండి. లేదా "పార్థూ కి అన్ని రకాల మ్యూజిక్ enjoy చెయ్యటం రాదని సరి పెట్టేసుకోండి.

ఇక, కృతజ్ఞతలు :

1) పాటల మీద interest కలిగించిన నాన్నగారి కి,
2) చదువు లో నన్ను ఆదర్శం గా తీసుకోపోయినా, ఇళయరాజా విషయం లో తీసుకునేలా చేసిన "అన్నయ్య" కి (ప్రముఖ IT కంపెనీ లో "Telecom" విభాగానికి Vice-President offshore లో)
3) ఈ సోది అంతా, సహనం గా టైప్ చేసిన సూర్య కుమారి గారికి,
4) మీరు సెలెక్ట్ చేసే "టాప్ 25 పాటలు" చూడాలని వుంది అని ప్రోత్సహించి లిస్ట్ చేయించిన మిత్రుడు "కిరన్" కి,
5) తన దగ్గర వున్న ఎన్నో తమిళ ఆణిముత్యాలని నాకు హాపిగ్గా రికార్డ్ చేసి ఇచ్చిన మిత్రుడు "పట్టాభిరామన్" కి,
6) నా దగ్గర మిస్ అయిన ఎన్నో IR తెలుగు పాటలను, ఒంగోలు లో "శ్రీనివాసా రేడియో షాప్" చుట్టూ తిరిగి, తిరిగి అరిగిపోయిన LP రికార్డ్ లను వెలికి తీయించి, నాకు cassette/CD ల రూపం లో అందచేసిన మరో మిత్రుడు "శశికాంత్" కి,
7) ఎంత విసిగించినా, విసుక్కోక, నా కోసం "రాజా" కి సంబంధించిన ఎన్నో విషయాలను "కాఫీ" ఇచ్చి మరీ చెప్పిన creative director "వంశీ" గారి కి (2001 ఇండియా ట్రిప్ లో)

పార్థు
<< Prev

---

మీ సూచనలూ, సలహాలు రచయిత Parthu కి తెలియచేయండి.
మీ అభిప్రాయాలు రచ్చబండ లో తెలియచేయండి